

నేటి దినపత్రిక
# సూర్య



## కర్నూలు


గురువారం | 31 - 1 - 2013 | పేజీలు -12


# శ్రీలక్ష్మిలో క్రియ లర్నింగ్ స్టూడియో ఆవిర్భావం





**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత విద్యావిధానంలో విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలేదు. నిజ జీవితంలో ఈ విధానం అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడటంలేదు. విద్యార్థుల మార్కులే ధ్యేయంగా పెట్టుకొని బట్టి పట్టే విధానాన్ని అనుసరిస్తున్నారని అంతేకాకుండా రాష్ట్ర కేంద్ర మండలిలకు చెందిన విద్యావేత్తలు అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు. విశ్వవ్యాప్తంగా విద్యా వ్యవస్థలు భారతదేశం 74 వ స్థానంలో వెనుకబడి ఉందని క్రియలర్నింగ్ స్టూడియో ఫౌండర్అండ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వరెడ్డి అకాడమిక్ డైరెక్టర్ టెర్రీ రేస్ట్ అధ్యక్షతన శ్రీలక్ష్మి విద్యా సంస్థలలో క్రియ లర్నింగ్‌విద్యావిధానాన్ని అమలుకు, దీంతో పాటు హైదరాబాద్‌గీతాంజలి విద్య సంస్థలలో ఈ విదానాన్ని అమలు పరుస్తున్నామని ప్రస్తుతం ప్రపంచంలో 7500 విద్యా సంస్థలు ఆధునిక క్రియ లర్నింగ్ స్టూడియో విదానం అమలలో ఉండటం గర్వించదగ్గ విషయం. ఈ విదానాన్ని ప్రతి విషయాన్ని విద్యార్థులలో అనుభవ పూర్వకంగా పూర్తి విషయ పరిజ్ఞానం పొందుతారు. అంతే కాకుండా విద్యార్థులలో భావ వక్తికరణ నైపుణ్యాలు అలబడుతాయి. ఇందులో భాగంగా బుధవారం ఎస్‌వీఆర్ కాలనీలోని శ్రీలక్ష్మి హైస్కూల్‌లో జెసి కన్నబాబు ప్రారంభ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డిఆర్‌డిఓ మాజీ డైరెక్టర్ ఎల్ ఆర్‌జయంతి హాజరై మాట్లాడుతూ నేటి విద్యారంగంలో పోటీ తత్వాన్ని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవీలత మాట్లాడుతూ 20 సం॥లుగా శ్రీలక్ష్మి సంస్థల విద్యార్థులు అన్నిరంగాలలో ముందంజలో ఉన్నారన్నారు.

మావిద్యా సం స్థల ప్రణాళికలను మరింత మెరుగు పరిచేందుకు వెంకటరమణ కాలనీలోని శ్రీలక్ష్మి హైస్కూల్‌లో తొలిసారిగా క్రియ లర్నింగ్ స్టూడియోను అమలు చేసినందుకు గర్విస్తున్నామన్నారు. విద్యార్థులు సులువుగా పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడానికి ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని అంతే కాకుండా వారిలో సృజనాత్మక ఆలోచన విదానాన్ని భావవ్యక్తికరణ నైపుణ్యాలు అలవడుతాయని, దీని వలన భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదురోహిస్తారని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్, స్కూల్ ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.